ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10.02.2025 సమయం. 19.05 గంటలు

**ముఖ్యాంశాలు**

1. పరీక్షల సమయంలో ఒత్తిడిని, ఆందోళనను ఎలా అధిగమించాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్షా పే చర్చా కార్యక్రమంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు.
2. నేటి నుంచి 111 జిల్లాల్లోని 17.5 కోట్ల జనాభాకు ఉచితంగా మందులు అందుబాటులో ఉంచుతామని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జెపి నడ్డా తెలిపారు.
3. ఎరో ఇండియా 15వ ఎడిషన్ ప్రదర్శనను- రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ రోజు బెంగుళూరులోని యెలహంక వైమానిక స్థావరంలో ప్రారంభించారు.
4. రేపు యునాని దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.

……………………………………….

## PREZ – UNANI DAY

రేపు యునాని దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సదస్సులో కేంద్ర శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా పాల్గొంటారు. ప్రముఖ యునాని వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు హకీమ్ అజ్మల్ ఖాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీని యునానీ దినోత్సవంగా జరుపుకుంటారు. "యునాని వైద్యంలో సమగ్ర ఆరోగ్య పరిష్కారాలు- యునాని మందుల్లో నూతన ఆవిష్కరణలు' - ఒక

మార్గం" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును -యునాని వైద్య కేంద్ర పరిశోధనా మండలి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రధాన పరిశోధన సంస్థ నిర్వహిస్తోంది. ……Nsd

**RS- BUDGET**

2025-26 కేంద్ర బడ్జెట్‌పై రాజ్యసభలో ఈరోజు చర్చ జరిగింది. చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్ సభ్యుడు పి.చిదంబరం ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జిడిపిలో దేశ ఉత్పాదక రంగం వాటా పడిపోయిందని అన్నారు. ఆర్థిక సర్వే 2025ని ఉటంకిస్తూ, 2014లో తయారీ రంగం వాటా 15.07 శాతం ఉండగా, 2019లో అది 13.46 శాతానికి, 2023లో 12.93 శాతానికి పడిపోయిందని, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, తయారీ రంగం రెండింటిలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగంపై ప్రభుత్వం స్పష్టమైన డేటా ఇవ్వలేదని, యువతలో నిరుద్యోగం 10 శాతానికి పైగా ఉండగా, ప్రభుత్వం మాత్రం 3.2 శాతం మాత్రమే వుందని చెబుతోందని అన్నారు. అమెరికా నుంచి భారతీయులను బహిష్కరించిన అంశంపై కూడా చిదంబరం ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ సభ్యుల ఆరోపణలపై సభా నాయకుడు- జెపి నడ్డా స్పందిస్తూ, తయారీ రంగంతో సహా వివిధ రంగాలలో ప్రభుత్వం తీసుకున్న పలు చర్యలను వివరించారు. చర్చలో పాల్గొన్న బిజెపికి చెందిన దినేష్ శర్మ మాట్లాడుతూ, ఈ బడ్జెట్‌లో మహిళలు, సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాల సాధికారత కోసం ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. చర్చ కొనసాగుతోంది.

Nsd

**AERO INDIA**

ఏరో ఇండియా 15వ ఎడిషన్ ప్రదర్శనను- రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ రోజు బెంగుళూరులోని యెలహంక వైమానిక స్థావరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి .... రక్షణ ఉత్పత్తిలో మన దేశ సుస్థిర శక్తి, సామర్థ్యాలకుఈ ప్రదర్శన ప్రతిబింబంగా వుందని అన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' అనే మనదేశ లక్ష్యానికి అనుగుణంగా, ఏరో ఇండియా 2025 ప్రదర్శన జరుగుతుందోని

తెలిపారు.  ఐదు రోజుల పాటు జరిగే ఆసియాలోనే అతి పెద్దదైన ఈ ప్రదర్శనలో ప్రముఖ ప్రపంచ విమానయాన సంస్థలు, అత్యాధునిక ఉత్పత్తులతో పాటు రాఫెల్, తేజ్ స్ విమానాలు స్వదేశీ ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నాయి... ··· Nsd

**PARIKSHA PE CHARCHA**

పరీక్షల సమయంలో ఒత్తిడిని, ఆందోళనను ఎలా అధిగమించాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో మాట్లాడుతూ... మోదీ తృణ ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల ప్రాధాన్యత గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. పౌష్టికాహారం, ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ... నిద్ర అనేది పౌష్టికాహారంపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు పగటిపూట ఎండలో గడపాలని సూచించారు.

(BYTE-PM)

పరీక్షల్లో తక్కువ మార్కులు  ఇంట్లో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తాయని అంగీకరిస్తూ, ఒత్తిడిని నియంత్రించడంలో విద్యార్థులకు చిట్కాలు సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, తమను తాము పరీక్షలకు సన్నద్ధం  చేసుకుంటూ ఉండాలని సూచించారు.

(BYTE-PM)

ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు ప్రధాన మంత్రి జవాబు ఇస్తూ, పరీక్షల సమయంలో ఉత్పన్నమయ్యే వత్తిడి, స్వీయ సందేహాలతో సంబంధం లేకుండా విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు.. విద్యార్థులు తమకు నచ్చని సబ్జెక్టులను సవాలుగా తీసుకొని వాటిపై అధ్యయనం చేయాలని  అన్నారు.

**NSD**

**RS- PMUY**

2016లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ప్రారంభించినప్పటి నుంచి లబ్ధిదారులకు 10 కోట్లకుపైగా ఎల్‌పీజీ కనెక్షన్లు మంజూరు అయ్యాయని ప్రభుత్వం తెలిపింది. దేశంలో 29

లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పెట్రోలియం, సహజవాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఈ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఎలాంటి గడువు విధించలేదని తెలియజేశారు.

**NSD**

**EC TRAINING**

తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఈరోజు వనపర్తి IDOC నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌లో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఇందులో వనపర్తి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు. PTC/WPY

**దక్షిణ మధ్య రైల్వే**

మహా కుంభమేళా జరుగుతున్న ప్రయాగరాజ్‌లో ఉన్న ఎనిమిది రైల్వే స్టేషన్లలో కార్యకలాపాలు జరగడం లేదని, రైళ్లు నడవడం లేదని వస్తున్న పుకార్లు నమ్మవద్దని దక్షిణ మధ్య రైల్వే పౌరసంబంధాల అధికారి శ్రీధర్ తెలియజేశారు. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు నిరంతరాయంగా రైల్వే సేవలు అందిస్తోందని తెలిపారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే అన్ని చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అదనంగా వెయిటింగ్ హాల్స్, సహాయ కేంద్రాలు తదితరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రయాగ్ రాజ్‌లోని 8 రైల్వే స్టేషన్లలోని పరిస్థితిని డీఆర్ఎం స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పీఎన్

**నడ్డా**

లింఫాటిక్ ఫైలేరియాసిస్ నివారణ కోసం వార్షిక జాతీయ ప్రజారోగ్య పరిపాలన ప్రచారాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ రోజు ప్రారంభించారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్ LF ప్రభావిత రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన వీడియో

కాన్ఫరెన్స్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ దేశంలో లింఫాటిక్ ఫైలేరియాసిస్ ను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 2027 నాటికి ఈ వ్యాధిని దేశం నుంచి తరిమివేయడమే తమ లక్ష్యమని వివరించారు. 111 ప్రభావిత జిల్లాల్లోని 17.5 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఈ రోజు నుంచి ఔషధాలు అందిస్తామని తెలిపారు. ఐదంచెల వ్యూహాన్ని అనుసరించి వ్యాధిని 2030 కంటే ముందే నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

**NSD**

**MAHESH GOUD**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రహస్య పొత్తు పెట్టుకున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈరోజు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం రిమ్మనగూడలో మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ మాట్లాడుతూ... ఫాంహౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతిపక్ష నేత హోదాలో ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు.

PTC/SDPT

**SANJIO** **EP-I**
**10.02.2025**

**PREZ - UNANI DAY**

President Droupadi Murmu will inaugurate the two-day International Conference on Unani Day tomorrow in New Delhi. Minister of Science and Technology Dr. Jitendra Singh will also be present on the occasion.

The 11th of February is celebrated as Unani Day every year, celebrating the birth anniversary of eminent Unani physician, educator, and freedom fighter Hakim Ajmal Khan. The Central Council for Research in Unani Medicine, a premier research council under the Ministry of Ayush is hosting the two day International Conference on "Innovations in Unani Medicine for Integrative Health Solutions - A Way Forward". It will be a

platform for dialogue, collaboration, and knowledge exchange, aiming to highlight the pivotal role of Unani Medicine in the promotion of global health and well-being.

**<><>Suparna/1608 hrs**

**MN** **DP-I**

**10.02.2025**

**-PARIKSHA PE CHARCHA EARLY**

Prime Minister Narendra Modi has highlighted the importance of millets and vegetables. He was interacting with students in the eighth edition of the popular interactive program 'Pariksha Pe Charcha' in New Delhi. In a video released today, the Prime Minister addressed students on how to overcome stress and anxiety during exams. He emphasised the importance of nutrition and wellness stating that absence of illness does not equate to being healthy. The Prime Minister also pointed out that sleep is dependent on nutrition, highlighting that medical science recognizes the importance of sleep. He encouraged students to spend time in the morning sun.

(BYTE-PM)

He also gave tips to students on mastering pressure, acknowledging that low grades often create a tense environment at home. He advised students to prepare without stressing over this pressure and to keep challenging themselves.

**(BYTE-PM)**

During an interaction, Aluvela Saiteja, a student from Telangana said that the Prime Minister's words were inspiring and would be helpful for him during the exams. Preeti Biswal, one of the student asked Mr. Modi to advise the talented and hardworking students of the country. Replying to the question, the Prime Minister emphasized that students should remain positive irrespective of the pressure and self-doubt that arises during the exam season.

Another student asked how important time management is during the exams. Responding to it the Prime Minister said that understanding time is very important and advised the students to make a to-do list to track the activities. He urged the students to take a challenge against the subjects that they don't like.

**(BYTE-STUDENTS)**

The programme is being telecasted live on Akashvani, Doordarshan, Swayam, Swayam Prabha, the PMO YouTube channel, and the social media channels of the Education and Information and Broadcasting Ministries. In this edition, around thirty six students from all states and Union Territories have been selected to interact directly with the Prime Minister. With over 5 crore participation, this year's program exemplifies its status as a Jan Andolan, inspiring collective celebration of learning.

Pariksha Pe Charcha 2025 will feature seven insightful episodes, bringing together renowned personalities from diverse fields to guide students on essential aspects of life and learning. Over the years, Pariksha Pe Charcha has evolved into an opportunity aimed at transforming exam-related stress into positive energy. By addressing real questions and offering actionable solutions, Prime Minister Narendra Modi has bridged the gap between policy and practice, empowering students to thrive under pressure.

**<><>SUMIT/PALLAVI/1148 HRS**

---

**KGS EP-I 09-02-2025**

**AERO INDIA- RAJNATH SINGH**

On the eve of the 15th edition of Aero India, Defence Minister Rajnath Singh said that the event will drive forward the government's vision of a strong and self-reliant India besides serving as a source of inspiration for our youth, fostering scientific temperament and a spirit of innovation. Addressing a press conference in Bengaluru, Rajnath Singh said that Aero India is a platform that showcases the strength, resilience, and self-reliance of New India. It is not just crucial for India's defence preparedness, but it also plays a pivotal role in shaping the future of our nation, he added.

The Defence Minister underlined that it will demonstrate our defence capabilities and forge global partnerships.

The first three days of Aero India 2025, beginning from tomorrow, will be business days, while February 13 and 14 have been set as public days to allow people to witness the show. The event will provide a platform for forging partnerships between foreign and Indian firms and the discovery of new avenues in the global value chain to accelerate the indigenisation process.

<><><>

NET/1950 Hrs.

**SANJIO EP-I 10.02.2025**

**EVE JP NADDA**

Union Minister for Health and Family Welfare, Jagat Prakash Nadda has launched the Annual Nationwide Mass Drug Administration (MDA) Campaign for Lymphatic Filariasis (LF) Elimination through a video conference today. **During his address, Mr Nadda said that India has and will continue to remain steadfast in its commitment to eliminate Lymphatic Filariasis. The Minister said, government resolve is to achieve Lymphatic Filariasis elimination target by 2027. He said from today, medicines will be made available free of cost to over 17.5 crore population across 111 endemic districts. The Minister called for the implementation of a five-pronged strategy to ensure that the disease is eliminated much ahead of the Sustainable Development Goal of 2030. He emphasized the importance of ensuring that no one is left out during the MDA campaign which takes place twice a year in 111 districts in 13 states.**

**Mr Nadda** urged the States and union territories to monitor the **Drug Administration** campaign at a state level and ensure the political and administrative leadership at the identified district levels does the same. The Minister said that this initiative aims to protect millions from this debilitating disease and accelerate India's fight against Lymphatic Filariasis. Mr. Nadda requested the State Health Ministers to involve elected representatives, especially Members of Legislative Assemblies and Councils and Panchayati Raj Institutions to encourage their active participation in effectively implementing MDA activities.

**BYTE- JP NADDA**

**https://x.com/ANI/status/1888835612238848193**

**A five-pronged strategy to combat filaria (Lymphatic Filariasis) typically includes- Mass Drug Administration (MDA), Morbidity Management and Disability Prevention (MMDP), Vector Control, High-Level Advocacy, and Innovative Approaches which could involve leveraging digital platforms and advanced diagnostics for early detection and treatment.** **<<<>>>**

**AKSHIT/1846**

**SANJIO::HC EPP 10.02.2025**

**RS- PMUY**

The government today said that over 10 crore LPG connections have been released among the beneficiaries since the launch of the Pradhan Mantri Ujjwala Yojana in 2016. In a written reply in the Rajya Sabha, Minister of State for Petroleum and Natural Gas, Suresh said that over 29 lakh applications for release of LPG connections are pending in the country. He informed that no timeline has been set for clearance of pending applications under the scheme. <><>

**Parliament team/1745 HRS**